నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
04 సెప్టెంబర్ 2024

# తెలంగాణ ప్రాంతీయం



## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా

**మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)**
అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ఇప్పటికే పలు మార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, త్వరలో కొత్త పాలసీ రూపకల్పన ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రతినిధులు మంగళవారం మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, తమ సొసైటీ విషయాలపై చర్చించారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. తమ సొసైటీ 2008 లో ఏర్పడిందని, అప్పటి నుంచి మూడు దఫాలుగా జర్నలిస్టుల నుంచి సభ్యత్వం తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం సొసైటీలో 1300 మంది సభ్యులున్నారని అధ్యక్షుడు మామిడి సోమయ్య వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ పత్రికలు,ఛానెళ్ళలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు చాలా ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని ఏ విధంగా ఇవ్వాలన్న విషయంలో కసరత్తు చేయాల్సి ఉన్నందున దీనికి కొంత సమయం పడుతుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలో ఉన్న 1300 మంది జర్నలిస్టుల అర్హత, సీనియారిటీ ప్రకారం లిస్టు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు యర్రమిల్లి రామారావు, కరుణాకర్, అంజిరెడ్డి, నాగవాణి, టి. శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా...
# మరీనా మాదాపూర్ గుంత

- చందానగర్ ఇంజినీరింగ్ అధిక్కరుల నిర్లక్ష్యం
- జోనల్ కమిస్నర్ గారు జర చూడండి
- హైటెక్ సిటీ వాసులకు ప్రాణసంకటం
- ప్రమాదకరంగా మారిన కాలువ గుంత
- అదమరిస్తే అంతే సంగతులు
- ఆరు నెలలైనా పూర్తికాని పనులు




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)**
వర్షాకాలంలో సెల్లార్లు భారీ గొంతులు తవ్వొద్దంటూ ఆదేశాలు జారీ చేసే జిహెచ్ఎంసి అధికారులే తప్పు చేస్తున్నారు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు భారీ వర్షాలు పడితే అందులో నీరు చేరి గుర్తించలేకపోతే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. చందానగర్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారుల తప్పిదం హైటెక్ సిటీ వాసులకు ప్రాణ ప్రాణసంకటంగా మారింది.
మాదాపూర్ హైటెక్ సిటీ ప్రధాన రహదారి పై నీరు నిలవకుండా ఉండేందుకు కాలువ నిర్మిస్తున్నారు. నెలరోజుల పూర్తి చేయాల్సిన కాలువ నిర్మాణం పనులు వర్షాకాలం ముంచుకొచ్చిన పూర్తికాలేదు.రోడ్డు
పక్కన ఏర్పడ్డ భారీ గుంత భయభ్రాంతులకు గురిచేస్తోంది.సిటీ వైన్స్ ముందు, విక్రమ్ హాస్పిటల్ వర్షం నీరు నిలవకుండా ఉండేందుకు కాలువ నిర్మిస్తున్నారు.ఈ కాలువ నిర్మాణం అంజని నగర్ వాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ప్రధాన రహదారి గుండా వెళ్లే కాలువ నిర్మాణం అసంపూర్తిగా వదిలేశారు. ప్రధాన రహదారి పక్కన కల్వర్టు కోసం భారీ గుంత తవ్వి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో రోడ్లపై నీరు ప్రవహిస్తున్నప్పుడు ఈ గొంతు గుర్తుపట్టలేక అందులో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి.
వర్షాకాలంలో సెల్లార్లు తవ్వితే,రోడ్డు కటింగ్ చెడితే చర్యలు చేపడతామని చెప్పే జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ప్రమాదకరంగా ఏర్పడ్డ గుంతలను పూడ్చి వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఈ విషయంపై ఇంజనీరింగ్ అధికారులకు కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. దీంతో ఈ రోడ్డుకు ఇరువైపులా నివాసం ఉండే కాలనీవాసులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు పొరపాటున వాహన మధు తప్పితే అందులో పడి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. గత ఏడాది వర్షాకాలంలో ఇదే ప్రాంతంలో మ్యాన్ హెూల్ గుర్తించలేక అందులో అందులో పడి మృతి చెందాడు. అయినా జిహెచ్ఎంసి సంధ్య నగర్ సర్కిల్ ఇంజనీర్ అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఎంతో ఇబ్బందికరంగా మారినా కల్వర్టు నిర్మాణం కోసం తవ్విన బారి గుంత పూడ్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

-మిగతా 2లో

## గ్రామాల్లో పారిశుధ్యంపై శ్రద్ధ

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 03(నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల పంచాయతీ అధికారి నాగరాజు సూచించారు. మండలంలోని ముత్తారం, భీమదేవరపల్లి గ్రామాల్లో డ్రైడే కార్యక్రమంలో భాగంగా మంగళవారం పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమల బెడద తప్పుతుందన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేశారు.గ్రామాల్లో శానిటేషన్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని సైడ్ డ్రైనేజీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, దోమల నివారణకు మందు



పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సంపత్ కుమార్, సురేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది కదారి ప్రేమానందం, ఆశా కార్యకర్త రేణుకుంట్ల భాగ్య, అంగన్వాడి టీచర్ కవిత, రేషన్ డీలర్ బుగ్గ సుధీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంగళపల్లి చెరువు తూములకు మరమ్మతులు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లి గ్రామంలోని చిన్నవేణి కుంట చెరువు గత వారం రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు మత్తడి పక్కనున్న తూము లీకైంది. చెరువు నిండడంతో నీరు వృధాగా పోతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం వంగర గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓల్లాల రమేష్ ఆధ్వర్యంలో మరమ్మత్తుల చేసారు. జెసిబి సహాయంతో అడ్డుగా మట్టిపోసి తూముకు మరమ్మత్తులు చేసి అనంతరం లీకేజీలు లేకుండా చేశారు. నీటిపారుదల శాఖ ఇంజనీర్ కృష్ణ కాంత్, వంగర కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓల్లల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజ్జల సంజీవ్మారం సతీష్ మర్రి రవి బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం మత్తులో యువకుల హల్చల్

**ఇదేమని ప్రశ్నించిన కాలనీవాసులపై దాడులు**

**అల్వాల్, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)**
ఓల్డ్ ఆల్వాల్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ ఫేస్2 లో ఓ గోదాంలో ఉంటున్న యువకులు గంజాయి మద్యం సేవించి ఆదివారం రాత్రి విరంగం సృష్టించారు. ఓల్డ్ ఆల్వాల్ లోని సాయి నగర్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా కొన్ని నెలల క్రితం (గోదాంలో షెడ్డు) నిర్మించారు. అప్పటినుంచి బియ్యం కిరాణా సామాగ్రి నిల్వ చేసుకుంటూ ఉన్నారు. ఆ గోదాంలో కొంతమంది యువకులు ఉంటున్నారు. ఆదివారం రాత్రి ఓ వ్యాపారి మద్యం గంజాయి మత్తులో నగ్నంగా వీధిలోకి వచ్చి హల్చల్ చేశారు. స్థానిక సాయి నగర్ కాలనీవాసులు నిలదీయడంతో గోదాం నిర్వాహకుడు ముఖేష్ అక్కడికి చేరుకొని కాలనీ వాసులపై దుర్భాషలాడుతూ కాలనీ వాసులను భయపెట్టాడు. దీనితో సాయి నగర్ కాలిని వాసులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముఖేష్ అతని అనుచరులపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## నీరు నిల్వకుండా తక్షణ చర్యలు

**- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**

**అల్వాల్, సెప్టెంబర్3( నినాదం న్యూస్):**
వర్షం ప్రభావిత ప్రాంతాలలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. డివిజన్లోని రెడ్డి ఇంట్లో రోడ్ నెంబర్ 12 లోనాల బ్లాక్ ఐ రోడ్డుపై మురికి నీరు ప్రవహించడంతో కాలనీవాసులు కార్పొరేటర్కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, మ్యాన్ సున్ ఎమర్జెన్సీ టీముతో వర్క్ ఇన్స్పెక్టర్ రామారావుతో కలిసి పరిశీలించారు. నాళ్లపై స్లాబ్ ను తెరిచి వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశిం చారు. వెంటనే స్పందించిన సిబ్బంది క్లియర్ చేశారు.



# తక్కువ ధరకే మట్టి వినాయకులు

- విక్రయదారుడు కుమ్మరి ఆంజనేయులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 నినాదం న్యూస్:**
మావద్ద సరసమైన ధరలకు మట్టి వినాయకులు లభిస్తాయని మట్టి వినాయకుల విక్రయదారుడు కుమ్మరి ఆంజనేయులు అన్నారు. మంగళవారం మట్టి వినాయకుల విక్రయ దారుడు కుమ్మరి ఆంజనేయులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి రోడ్డులో గల జనతా జ్యువలరీ షాపు ప్రక్కన హర్షిత లేడీస్ ఎంపోరియంలో మట్టి వినాయకులు లభ్యమవుతాయని అన్నారు. మా వద్ద 3 ఇంచుల నుండి 3 ఫీట్ల వరకు మట్టి వినాయకులు ఉంటాయని అన్నారు. సైజును బట్టి 45 రూపాయల నుండి 3000 రూపాయల వరకు ధర ఉంటుందని పేర్కొన్నారు. మట్టి వినాయకులను వాడడం వలన పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామని, మట్టి వినాయకులు నీటిలో సులభంగా కరిగిపోవడం వలన పర్యావరణంను పరిరక్షించుకోవచ్చని అన్నారు. కొన్ని కెమికల్స్ వాడిన వినాయకులను ఉపయోగించడం వలన పర్యావరణం కలుషితమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయకులనే ఉపయోగించాలని హితువు పలికారు. పర్యావరణ పరిరక్షకులు మట్టి వినాయకులనే ఉపయోగించాలని చెప్పిన సందర్భాలు చాలా ఉన్నాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు.

# రోడ్డు పై మహిళ మృతి



**కొడంగల్ సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)**
జాతీయ రహదారి163పై కొడంగల్ పట్టణానికి సమీపంలోని రేగడిమైలారం గ్రామంలో రోడ్డుపై మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రేగడిమైలారం గ్రామానికి చెందిన బొప్పలి క్రిష్ణయ్య చెల్లెలు బొప్పలి భవాని(28) శారీరకంగా బలహీనంగా ఉండేదని, మతిస్థిమితం సరిగా ఉండేది కాదని, ఇంట్లో సరిగా ఉండక తిరుగుతూ ఉండేదని,మధ్యానికి బానిసైందనీ, ఈకార్యక్రమంలో సోమవారం రాత్రి తిరుగుతూ రోడ్డు పై పడి మృతిచెందిందనీ మృతురాలి సోదరుడు బొప్పలి క్రిష్ణ తెలిపారు. మృతదేహాన్ని కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత అంత్యక్రియలు జరిపినట్లు ఆయన అన్నారు.

# బిజెపి పార్టీ సమావేశంలో కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌తో కలిసి బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరైనారు.



# దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి : వ్యకాసం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 2 నినాదం న్యూస్**




భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 'ఆళ్లపల్లి మండలంలో అకాల వర్షాలకు రోడ్లు, కొట్టుకుపోయాయి. బ్రిడ్జిలు దెబ్బతిన్నాయి. పంట చేలైన పత్తి, మొక్కజొన్న, వరి పొలాలు ఇతర పంటలు వర్షాలకు దెబ్బతిన్నాయి. అన్నదాతకు కన్నీరు మిగిల్చాయి. మండలంలోని కిన్నెరసాని,జల్లేరు వాగులు ఉధృతంగా ప్రవహించాయి. నిత్యం ప్రజలు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రయాణిస్తుంటారు. మార్గమధ్యంలో అనిశెట్టి పల్లి వద్ద పుణ్యపువాగు, సిద్ధారం వద్ద దయ్యాల వాగు, రాయపాడు వద్ద కిన్నెరసానిలో లెవెల్ బ్రిడ్జిలు ఉన్నందున వర్షం వచ్చినప్పుడల్లా నీరు బ్రిడ్జిలు పైనుంచి ప్రవహిస్తుంది. వర్షం వచ్చిందంటే రెండు మూడు రోజులు ప్రయాణాలు బందు చేసుకోవాల్సి ఉంటుంది. వరద నీరు తగ్గేవరకు ఎంత అత్యవసరమైన ప్రయాణాలు చేసుకోవడం వీలుకాదు. మరియు భారీ వర్షాలు ఉన్నప్పుడు సంపత్ నగర్ ఊరు దగ్గర స్మశాన వాటిక వద్ద గత నాలుగైదు సంవత్సరాలుగా నిత్యం రోడ్డు కొట్టుకుపోతుంది. ప్రతి సంవత్సరం రోడ్డు తెగిపోతుంది. అప్పటివరకు తాత్కాలిక చర్యలు చేపట్టి చేతులు దులిపేసుకుంటున్న అధికారులు శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారు. నిన్న కురిసిన భారీ వర్షానికి రోడ్డు మొత్తం తెగిపోయింది. ఆళ్లపల్లి నుండి లక్ష్మీపురం వెళ్లే రహదారిలో నీటి ప్రవాహానికి బ్రిడ్జి కుంగిపోయింది. రాయ గూడెం గ్రామానికి ఇరువైపులా వాగులు విస్తృతంగా ప్రవహించడం వలన ప్రయాణాలు స్థంభించిపోయాయి. మర్కోడు ప్రాంతంలో జల్లేరు ఉప్పొంగడం చెరువులు అలుగుబడటం వలన కొన్ని గ్రామాలలోకి నీళ్లు వెళ్ళటం అందువలన ప్రజలు నష్టపోవడం జరిగింది. అందుకని జిల్లా అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన తెగిపోయిన రోడ్లు బ్రిడ్జిలు వెంటనే నిర్మించాలని వర్షాలకు రవాణా సౌకర్యాలు స్థంభించకుండా పుణ్యపువాగు దయ్యాల వాగు కిన్నెరసాని వద్ద హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే కృంగిపోయిన లక్ష్మీపురం బ్రిడ్జిని పునర్నిర్మించాలి. నష్టపోయిన పంటలను అంచనా వేసి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి. తుఫాను దాటికి కూలిపోయిన ఇండ్లను నష్టం అంచనా వేసి తద్వారా ప్రభుత్వమే ఆదుకోవాలని' కోరారు.

## రుణమాఫీని పక్కదారి పట్టించేందుకే 'హైడ్రా'

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు పడిగళ్ల అశోక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 నినాదం న్యూస్:**
ఆంధ్రప్రదేశ్‌కు లాభం చేకూరడానికేనా లేకపోతే కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను పక్కదారి పట్టించి ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికా 'హైడ్రా' అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పడిగల్ అశోక్ బుధవారం నాడు ఒక ప్రకటనలో ఆరోపించారు. హైడ్రా పేరుతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా ఆడుతుందని, రైతు రుణమాఫీ విషయంలో, ఆరు గ్యారెంటీలను పక్కదారి పట్టించడానికి హైడ్రామ చేస్తున్నారన్నారు. మొన్నటి



ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు కేసీఆర్ పైన ఆయన చేసిన విమర్శలు అయినా ఉపదంపుడు ఉపన్యాసాలు విన్న ప్రజలు ఈ మహానుభావుడు కేసీఆర్ ను మించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తాడు అని నమ్మి అధికారం ఇచ్చారని అవేవి చేయకుండా, ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని అన్నారు.

# ప్రజలు అప్రమత్తతో ఉండాలి : ఎమ్ఆర్ఒ, ఎంపీడీవో

**మునగాల,సెప్టెంబర్ 3(నినాదం న్యూస్):**
మునగాల మండల పరిధిలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కొత్త ఆస్తి నష్టం, దానితోపాటు చెరువులు నుండి ఆలుగు లు పోస్తున్న వాటిని, వరదల తాగిడికి ధ్వంసమైన రహదారులను మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మంగళవారం పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని గణపవరంలో మాట్లాడుతూ... గణపవరం చెరువు పూర్తిగా నిండి అలుగు సాగుతుండడంతో రవాణా సౌకర్యాలకు అసౌకర్యంగా ఉందని ప్రస్తుతానికి వరద తగ్గుముఖం పట్టిందని... కానీ ఇదే పరిస్థితి పూర్తిగా ఉంటుందని చెప్పలేమని వాతావరణంలో మార్పులు... ఇంకా కొన్ని రోజులు వర్ష సూచనలు ఉన్నందున ప్రజలు అప్రమత్తతో మెలగాలని... ఎటువంటి అసౌకర్యం ఉన్న అధికారులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ముందుగా తెలిస్తే.... మాకు తెలియజేయాలని కోరారు.




ఈ కార్యక్రమంలో వీరి వెంట ఇరిగేషన్ ఏఈలు నరసింహమూర్తి, శ్రీనివాసులు ఆ ఆ గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

# ప్రమాదకరంగా మరీనా మాదాపూర్ గుంత

(మొదటిపేజీ తరువాయి..)

**ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా : దుండ్రా కుమారస్వామి**




హైటెక్ సిటీ కి కూత వేటు దూరంలో ఉన్న ప్రధాన రహదారి పక్కన భారీ గొంతు తవ్వి ఆరు నెలలు గడుస్తున్నా నిర్మాణం పనులు పూర్తి చేయలేదు. వర్షం కురిసే సమయంలో భారీగా నీరు ప్రవహిస్తే వాహనదారులు గుర్తించలేక అందులో పది ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది ప్రమాదకరమైన తెలిసిన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పట్టించుకోవడం లేదు. చందానగర్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి నిర్మాణం పనులు పూర్తి చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు కుమారస్వామి డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అనుమతులు లేక ఆగింది.**
రోడ్డుపై నిలిచే వర్షం నీరు పోయేందుకు వీలుగా కల్వర్టు నిర్మించామని చందానగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజు చెప్పారు. ప్రధాన రహదారిపై మ్యాన్ హోల్ నిర్మాణం గుంత తవ్వేందుకు పోలీసుల నుంచి అనుమతి లభించలేదు. ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని కారణంతో పోలీసులు నిర్మాణం పనులకు నిరాకరిస్తున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి గుంత తవ్వి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు వేగవంతం చేస్తాం.